# భాగం 17 'దివాణం సేరీవేట' (కథానిక)

## విషయక్రమం

17.0 ఉద్దేశం
17.1 ప్రవేశిక
17.2 పాఠ్యం 'దివాణం సేరీవేట' (కథానిక)
17.3 పాఠ్య సారాంశం

**ఆకళింపు ప్రశ్నలు**

17.4 తెలుసుకోదగిన అంశాలు

**అభ్యాసాలు చేయండి**

17.5 ముఖ్య విషయాలను గుర్తుంచు కుందాం

**అభ్యాసాలకు మాదిరి జవాబులు**

## 17.0 ఉద్దేశం

ఈ భాగంలో పూసపాటి కృష్ణంరాజు రాసిన దివాణం సేరీవేట అనే కళింగాంధ్ర కథానికను పరిచయం చేసుకుంటున్నారు. సాహిత్య వ్యాసాల్లో, పత్రికా రచనల్లో, యాత్రాచరిత్రలో, ఆత్మకథలో ఉపయోగించిన శైలులను ముందు భాగాల్లో పరిశీలించారు. కథానిక వాటి కంటే భిన్నమైన సాహిత్యరూపం. కథానికల్లో మానవ సంబంధాల చిత్రణ ఉంటుంది. అందువల్ల భిన్నశైలులను ఒకే రచనలో ఉపయోగించే అవసరం రచయితకు ఏర్పడుతుంది. ఈ భాగం చదివాక ఈ అవసరాన్నీ శైలులమధ్య తేడా మీరు విశదీకరించగలుగుతారు.

## 17.1 ప్రవేశిక

నిజంగా జరిగిన వృతాంతాన్నికానీ, ఊహించిన వృత్తాంతాన్నికానీ ఆసక్తికరంగా చెప్పటం కథనం. అట్లా చెప్పినది కథ. మానవ నాగరికతా చరిత్రలో తొలి దశలలోనే కథ పుట్టి ఉంటుంది. వాగ్రూపంగా ఉండిన జానపద వాఙ్మయంలో కథలకు ప్రాముఖ్యం ఉంది. అవి ఊకుడు కథలు; శ్రోతలను ఉద్దేశించినవి జీవితాన్ని అద్భుతంగా చిత్రించినవి. రాత పరికరాలూ, అచ్చు సౌకర్యాలూ, విద్యావకాశాలు ఆధునిక కాలంలో అధికమయ్యాక పాఠకులను ఉద్దేశించి కథలు అంటే కథానికలు వికాసాన్ని పొందాయి. అవి చదివే కథలు, సంఘజీవితాన్ని వాస్తవంగా చిత్రించటానికీ చదివేవాళ్ల సంస్కారాన్ని మార్చటానికీ ఉద్దేశించిన సాహిత్య రూపన ఇది.

తెలుగు సాహిత్యంలో కథానిక గురజాడ అప్పారావుతో మొదలైంది (1910). ఇతివృత్తంలో, పాత్ర స్వభావ చిత్రణలో, కథనంలో, వాతావరణ చిత్రణం భాషా ప్రయోగంలో, జీవిత సత్యాలను చెప్పటంలో గురజాడ తాము రాసిన కథల్లో ఆధునికతను సాధించారు. గురజాడ తర్వాత ఈనాటివరకూ తెలుగులో సుమారు రెండులక్షల కథానికలు వెలువడి ఉంటాయి.

కథ స్వరూపం గూర్చి నిర్మాణాన్ని గూర్చీ, వివరంగా చర్చలు జరిగాయి. చిన్నకథ లేదా కథానిక అనే ఈ ఆధునిక సాహిత్య ప్రక్రియ ప్రధాన లక్షణాలు స్థూలంగా ఇవి మనం అని మనం చెప్పుకోవచ్చు:

i) ఒక ముఖ్య పాత్రనో, ఒక సన్నివేశాన్నో ఒక అంశాన్నో కేంద్రంగా పెట్టుకొని వాస్తవ చిత్రణ చేస్తూ పొదుపుగా రాయటం అంటే కథలో సంక్షిప్తతనూ, సూ వనాన్నీ సాధించటం అన్నమాట.

ii) ఇన్ని పుటలకు లేదా ఇంత విస్తృతికి మించి ఉండకూడదని అనుకోరాదు. పరిమాణంపై కంటే ఎంత అవసరమో అంతే చెప్పే పద్ధతిని అనుసరించటం

iii) కథలో ఉచితమైన ప్రారంభమూ, క్రమ పరిణామమూ, వాటి పర్యవసానమైన ముగింపూ ఉండాలి. ముఖ్యంగా ఊహించని మలుపుతో కథముగిస్తే రక్తి కడుతుంది.

iv) కథలోని ఘట్టాలకు అనువైన వాతావరణాన్నీ వర్ణననూ సమకూర్చటం.

v) కథలోని పాత్రల సంభాషణలు సహజంగా పాత్ర ప్రాంతీయ వర్గమాండలికాలకు అనుగుణంగా ఉండటం.

దివాణం సేరీ వేట కళింగ ప్రాంత కథ. ఈ కథలోని ఇతివృత్తమూ, పాత్రలూ, వాతావరణమూ, భాషా ప్రయోగమూ ఆ ప్రాంత జీవితాన్ని మన కళ్లముందు నిలుపుతాయి. ఇట్లాంటి కథలను రాసిన కొద్ది మంచి కథానికా రచయితల్లో పూసపాటి కృష్ణంరాజు ఒకరు. సీతాలు వవ్వింది అనే కథల సంపుటిని ఆయన వెలువరించారు.

దివాణం సేరీవేట కథానికలో మనం ప్రధానంగా గమనించవలసినవి రెండు అంశాలు: 1. రచయిత తానుగా కథ చెపుతున్నాడు ఏ శైలిని వాడారు? 2. పాత్రలు తమ సంభాషణ క్రమంలో ఏ శైలులను వాడారు? కథా రచయిత కథనంలో ఆధునిక ప్రామాణిక వచన శైలిని వాడినట్లు మనం గమనించగలం. పాత్రలన్నీ ఒకే ప్రాంతానికి చెందినా వాటి వర్గస్వభావాలు వేరువేరు కాబట్టి రచయిత వర్గమాండలికాలను వాటి విషయంలో వాడారు. రాజులు మాట్లాడే పద్ధతి వేరు. బంగారు, మంగి, చిట్టి, సీతాలు మొదలైన వాళ్లు మాట్లాడే పద్ధతి వేరు.

ఇప్పుడు కథను చదవటం మొదలుపెడదాం:

## 17.2 దివాణం సేరీవేట

పూసపాటి కృష్ణంరాజు

అడవి పందిని పొడుచుకొచ్చేరు. యింకా సూర్యుడుదయించనేలేదు. చావిడి ముందు నీలాటి రేవుకి వెళ్లే పడతులంతా చుట్టూ వలయం కట్టి నిలుచున్నారు. పాలికాపులంతా పొలాలకు పోతూ పోతూ ఆ ముచ్చట కాస్త తొంగిచూసి మరీ వెళుతున్నారు. ఎదురుగావున్న కాగుచెట్టు పచ్చగా ఆకు తొడిగి ముచ్చటగా వుంది. పక్కనే చెట్టునానుకొని వున్న కోనేటిలో తామర పువ్వులూ, ఆకులూ, సూర్యునికోసం విప్పుకుంటూ వున్నాయి. బంగార్రాజు గారి పెద్దకొడుకు కాగుచెట్టుమీద కోతిలాగా మెలికలు తిరిగిపోతూ పంతువ్వుడకలు విరుస్తున్నాడు. కడవలు పట్టుకుని నోట్లో పందోము పుడకలు నములుకుంటూ రెండు చేతులూ వూపుతూ నెత్తిమీద కడవలు కిందపడకుండా కాసుకుంటూ ఒకర్నొకరు తోసుకుని అంతవరకూ సాగుతున్న లోకాభిరామాయణం చాలించి చచ్చిపడివున్న పందిని వింతగా తిలకిస్తున్నారు. చావిడి అరుగుల మీద చినరాజులంతా చతికిలబడి కూర్చున్నారు. రాట్లకూ స్తంభాలకూ వేటకుక్కల్ని కట్టేరు. గోడలకు చేరబెట్టిన యీటెలు తళతళా మెరిసిపోతున్నాయి. వాళ్ల ప్రతాపాలూ కబుర్లూ వీరోచిత గాథల్లో జయలక్ష్మిని చేపట్టిన సైనికుల సంభాషణల్ని స్ఫురింపచేస్తున్నాయి.

"ఓలమ్మో ! ఎంత బలిసిందే ! దాని జిమ్మడా; గరువు మీద ఏరుచనగ చేనంతా దానియె దాన్నెట్టుకుందే" అంది బంగారి నోటిలో వందేము వుడకతీసి తుబుక్కునవుమ్ముతూ.

"పెదరాజుగోరు అడివి కెళ్లినప్పుడింతకి నాలుగింతలుంటాయి కోరలు కూడా వొచ్చినయ్యో, నువ్వెరగవుగానె, నానారినొగిల్లో వని సేసేదాన్నె. అప్పుడా పెదరాజులంతా ఏటకెళ్లి వందుల్ని తెచ్చేరు. వందెడు దివానానికి వొచ్చినా అయ్యగోరువోళ్లు వులుసూ కూడ యెట్టేవోరు. ఎంత కమ్మగుండే దనుకున్నావు; మల్లీ జనమలో ఆనాటిది రుసి నూడ్నెదనుకో;" అంది మునలిమంగి నోరు చప్పరిస్తూ వడిపోయిన దివాణం గోడలవైపు చూస్తూ.

"ఓ చప్పుడు దాకెందుకె; నాను మా యత్తోరూళ్లో రాజు గోరి చేనోకి పాటుకెల్లినాను. ఆయాల ఉడువులోల్లందరికీనె ఏటపోతు నేయించి మావిడిబద్దలు నంచుకెట్టి వులుసూకూడా ఏసినారు. అది రునంతే రుసికాదు, గంగపిన్నమ్మా ! ఏదన్నా రాజుగోరింటికూడు రుసేనే నువ్వంటే ఏదో అనుకున్నాంగానె" అంది అట్టాడ చిట్టి.

"నీబొదదేందె ! గంగమ్మత్త అడివివందిచయం చెవుతుంది మద్దిని దానత్తోరూను" నరనమ్మ వినుక్కుంది.

"అడివివంది, మాంనం ఎప్పుడయినా మూనూసినావె? "చిట్టిని నిలవేనడిగింది గంగి. 'నా కెక్కడిదే ? నువ్వే ఆనోగిలీ ఆ నోగిలీ దేకుతావు. మావిడిబద్దలికీ గట్టాను. కుంతట్టుక్కురాయె అంతే తెత్తావా ఏవన్నానా? అక్కడే నోట్లో వోడీనుకొత్తావు. మాదాకా వొత్తాయా? అంది చిట్టి మూతి బిగించి.

కాసామంగికి వయన్సు మళ్లింది. మనువుకి వెళ్లకముందు రాజుగారి దివాణంలో అంట్లు తోమేది. వయన్సులో ఉండగానే దివాణం గోడలు జారిపోవడం రాజులు నత్తా నన్నగిల్లడమూను. అప్పటి రాజులు అరుగులు దిగేవారా ! కాలు కదిపేవారా ! యిప్పుడీ చినరాజులు ఎక్కడ చూచినా వారే, తోట కట్టల్లోనూ, మెట్టు గరువుల్లోనూ అన్ని జాతుల్తోనూ తిరుగుతున్నారు. దివాణంతోపాటు బుద్ధీ మారినట్టేనా? జారిన గోడలమీద తాటి కమ్మతో నిలబెట్టిన కొంజాను చావిడని అంటారు గాని ఆనాటి దివాన్ ఖానాకీ దీనికీ ఎలికేలేదు.

వదేళ్లకిందట ఊరు కాలిపోయినప్పుడు నకం నకం కాలి మొరడులా వున్నదాన్ని సింహద్వారమనీ, గోడలన్నీ జారి దిబ్బవడ్డ భాగాన్ని దివాన్ ఖానా అనీ, చావిడిముందు భాగాన్ని బొంకులు దిబ్బ అనీ, అనుకోవడం లాంఛన ప్రాయంగా మిగిలేయిగాని, వాటి న్వరూవమే మారిపోయింది. ఆ తరంలో మిగిలిన వారల్లా ఎనభై ఏళ్లు దాటిన రాభద్రరాజుగారు మాత్రము కనిపిన్తున్నారు. దర్జాలూ కోటలూ ఒక్కలాగున్నాయి. యివన్నీ కాసామంగికి తెలిసినవే అయినా అడివివందిని చూస్తూవుంటే అయ్యగారు దివాణంలో న్వయంగా తనను పిలిపించి దగ్గరుండి వందివాళ్లు వులును వడ్డింపిస్తే ఆప్యాయంగా తిన్నరోజులు జ్ఞప్తికొచ్చేయి.

ఈ మునలిరాజుగారు పూనుకొని తుప్పువట్టిన యిటెలను దులిపించి చినరాజుల నందర్నీ తలోకుక్కని మేవమని నరంజాం అంతా కూర్చి తరిఫీజు యిస్తున్నారు. వేట మొదలు పెట్టి ఆరు మాసాలయినా వంది వట్టుబడ్డం యిదే ప్రథమం. వేరుశనగకాయల రోజులు; పందులు కొండదిగి వల్లవు పొలాలకు వచ్చేయి. చేలు పాడుచేస్తున్నాయి, మాంతి బంగారి గరువు కొండ అంచునే వుంది. ఆ గరువులో చేనంతా వందుల పాలబడ్డదట. అందేకే బంగారి గోల పెడుతూ వుంది.

"అదేందె, చూత్తందోలమ్మా ! నాకు బయ్యమె, నాను నూడనేనమ్మో" అంది, అప్పుడే వచ్చిన ఎంకి, బిందె వయ్యారంగా నడుంమీద తిప్పుతూ'

"ఏటో లొగలాడె, చింగినాదంగాని, చచ్చినొల్లక తొంగున్న వంది దీనికోసం కన్ను తిప్పిందట," అంది సీతాలు వినురుగా; సీతాలు మాటకి అంతా గొల్లున నవ్వేరు.

ఎంకిని చూస్తే తక్కిన ఆడవాళ్ల కందరికీ ఏదో అనాలనే వుంటుంది. మంచి యీడులో వుంది. బొద్దంచు కోక కట్టుకుని కానీ అంత బొట్టు పెట్టుకుని పెద్దనవరంతో తాటికాయంత కొప్పు ముడివేసి ముక్కుని నత్తు కదుల్తూవుంటే గడ్డిబుంగ చేత్తో వూపుకుంటూ వీధిలో నడిచి వెళుతూ వుంటే చినరాజులంతా వాళ్ల హృదయాలమీద హంనలు నాట్యం చేస్తున్నట్టు మధనవడతారు. గడ్డిబుంగ వట్టుకుని ఎంకి ఏ గరువు మీదకు గడ్డివరకలకు వెళితే ఆ గరువంతా కళకళలాడుతూ వుండవలసిందే, ఒక అందగత్తె తక్కిన ఆడవాళ్ల హృదయాల్లో ఈర్ష్య రేకెత్తిస్తుంది.

"నా వూసెత్తొద్దంటే సిగ్గేటి" అంటూ బిందె నడుంమీద కుదురుగా వుంచుకొని గబగబా అంగలు వేసుకుంటూ నీలాటి రేవుకి వెళ్లుపోయింది ఎంకి.

రాంభద్ర రాజుగార్ని అంతా పెదరాజుగారని పిలుస్తారు. దివాణం పడిపోయినా కాలూ చెయ్యీ వొంగినా మీసాలు దువ్వడం, చేపాటి కఱ్ఱ వూపడం రాజుగార్ని వదల్లేదు. చేరీలోనుండి నక్క పల్లి చేపాటి కఱ్ఱ వూపుకుంటూ వస్తున్నారు. వెంకడు ఆయన వెనకనే పిల్లిలా అడుగులు వేసుకుంటూ నడుస్తున్నాడు. యీ కబురాకబురు చెప్పి పెదరాజుగార్ని స్వయంగా దగ్గరుండి తీసుకొస్తున్నాడు. ఆయన కుఱ్ఱతనంలో వేటలో ఆరితేరిన చెయ్యి. లేడిని మెప్పించి పరుగెత్తేవారట. యీవేట అంతా ఆయన పట్టుదల, ప్రజ్ఞాను, ఆయన చినరాజులందరికీ భీష్ముడు. అలా జనం అంతా రాజుగారిని చూసి దూరంగా తప్పుకున్నారు. వేటకుక్కలన్నీ తోక లాడించేయి. చినరాజు లంతా లేచి నిలుచుని పెదరాజుగారి మీద గౌరవం వెల్లడించేరు.

"ఏపొలంలో దూపుడయింది జగన్నాథం ?" అడిగారు రాజుగారు. జగన్నాథం చినరాజు లందరికీ వేటలో సైన్యాధిపతి. ఆయన దగ్గర రెండు కూనలున్నాయి. అందులో ఒకటి గాలికూన. ఆ కూనకోసం ఎన్నో వ్యయప్రయాసలకు లోనై తీసుకొచ్చేరట. పందిజాడ ఏవైపునుండి వస్తున్నదీ పసీగట్టి తక్కిన కుక్కల్ని వేటగాళ్లని ఆ వైపుకు నడిపిస్తుంది. అందుకు ఆ కుక్క అంటే అందరికీ అభిమానం.

"ఎఱ్ఱవాని గరువుమీద కూనల్ని విడిచిపెట్టాం బావాజీ" జగన్నాథం పెదరాజుగారికి మనవి చేసేరు.

"బొత్తిగా పరిగలా అవుపిస్తుంది, బాబూ?" రాజుగారు చేపాటికఱ్ఱ బుజాలమీద వేసుకుంటూ అడిగేరు.

"తొగలోవుండి గిడసదేరిపోయింది. తొగ నిరుటి తొగయికూడా వుంటది తాతయ్యా" సమాధానం చెప్పేడు, తాతమ్మ.

"వెళ్లిన గంటకే కూన గాల్లాగింది అందరం కూనల్ని విడిచి పెట్టాం. పంది గరువు దాటి బంద అరగడిలోకి దిగుతుండగా కుక్కలడ్డాయి. శంకరం యీటె చేసాడు" జగన్నాథంగారు మనవి చేసేరు.

"యిదేదో అంత బాగా ఆనడంలేదు జగన్నాథం" సందేహించేరు పెదరాజుగారు.

"ఒంటి పంది క్షణంలో తప్పుకుంది, లేకపోతే యీ పాటికి తమరు బండి తోలిందుకు అడవికి రావలసిందే" అన్నాడు సుదర్శనం.

"వీడి కోతలకేం లెద్దురు తాతయ్యా గెడ్డలో చతికిలబడి కూర్చున్నాడు. ఏమిటోయ్; యిక్కడున్నావని అడుగుతే "ఒంటి పంది నడ్డుకుని యిటొచ్చాను ఆ బలుసుదుబ్బు చాటుని మాటేసుక్కూర్చుంది మాట్లాడకు పుటాయించిపొద్ది" అంటాడు. తీరాచూస్తే అక్కడ పందీలేదు వాడి బొందాలేదు" అన్నాడు తాతమ్మ.

"అవునమ్మా, పంది మిమ్మల్ని పొడవమని అక్కడ కూర్చుంటుందా? క్షణంలో ములుగు ములుగు పొద్ది?" పంది ముందయితే అడ్డడం ఫాలాక్షుని తరంకాదు" అన్నారు అనుభవజ్ఞులు రాజుగారు.

"మీరు నామాట నమ్మరు ఏంచేద్దునూ" అన్నాడు సుదర్శనం.

"నీకింకా అనుభవం చాలదమ్మా, కుఱ్ఱకుంకవి" అంటూ పెదరాజుగారు మీసాలు దువ్వుకుని చావిడి అరుగుమీద కూర్చున్నారు.

"కాళ్లు కురసగా వున్నాయోయ్" అన్నారు రాజుగారే మళ్లీ ముభావంగా.

"అయినా విపరీతమైన బరువు వుంది తాతయ్యా ! నలుగురం పాత చేరీవరకూ మొయ్యలేక గూళ్లు పులిసిపోయినాయి" అన్నాడు శంకరం.

"ఏదో అయింది మంగలి తవిటియ్యకీ పీరుసాయిబుకీ వర్తమానం పంపేరా?" అంటూ లోగిళ్లోకి దయచేసేరు, పెదరాజుగారు.

"ఇంక ఆలస్యం ఎందుకూ, పట్టండి నలుగురూ, చావిట్లో వేద్దాం" అన్నారు జగన్నాథంగారు.

"శంకరం ! తాటికమ్మలు కోసుకురావద్దటోయ్" అడిగేడు తాతమ్మ.

"సుదర్శనం వాళ్ల పాలికాపుని పంపించాడు". అన్నాడు శంకరం.

"నేనూ వెళ్ళనా ముంగాల కమ్మలికి?" అడిగేడు బంగార్రాజుగారి అబ్బాయి నిక్కరు మీదకు లాక్కుంటూను. "ఒద్దు అరుగుమీద చావలు తీసివరండాలో యెయ్యమ్మా!" అన్నారు జగన్నాధంగారు. బంగార్రాజుగారి కుమారుడు తారాజువ్వలా పరుగెత్తేడు.

మంగలి తవిటియ్యా పీరుసాయిబూ చూరకత్తులు జిగజిగా మెరిసేలా పదును పెట్టుకుని వచ్చేరు.

సుదర్శనం, తాతమ్మా, బంగారం, మంగలి తవిటియ్యా పందిని తెచ్చి అమాంతం చావిడి వెనకభాగం వసారాలో చావలమీద దించేరు.

పావుగంటలో పందిని సాయిబూ, తవిటియ్యా, సుదర్శనం, జగన్నాధం కలిసి, ముక్కలు ముక్కలుగా తరిగేరు, మాంసపు దుకాణంలో కసాయివాడు దుక్కమీద కైమా కొట్టినట్టు చకచకా దుమ్ముల నన్నిటినీ తాతమ్మ విడమర్చేసాడు

"డాక్టరుగారికి ఒక వాటా పంపించండోయ్" అనుకుంటూ పెదరాజుగారు స్నానంచేసి యిస్త్రీపంచ కట్టుకుని చావిట్లోకి దయచేసేరు.

సాయిబు చావమీద మాంసము చిన్నచిన్న వాటాలు వేసేడు. తవిటియ్య క్షణంలో అన్ని వాటాలూ తాటికమ్మలతో అందంగా ముంగాలు కట్టేడు. ఊళ్లో రాజులంతా తలావాటా పట్టుకుపోయేరు. డిస్ట్రిక్టుబోర్డు ఆసుపత్రికి కొత్తగా వచ్చిన డాక్టరుగారికి కూడా ఒక వాటా పంపించేరు. ఒక గంటకి పూర్వం పెద్ద కమేలావలే వున్న చావిడి మళ్లా యధాస్థాయికి వచ్చింది.

రాజులంతా వేటపంది మాంసము సుష్టుగా భోజనంచేసి రోజంతా విశ్రాంతి తీసుకున్నారు. ఎండంతసేపూ స్కూలు కుర్రవాళ్లు చావిట్లో నిర్భయంగా ఆడుకున్నారు. మధ్యాహ్నం నాలుగు దాటింది. ఒక్కొక్కరే వచ్చి చావిట్లో ఆసీనులవుతున్నారు. పెదరాజుగారు కూడా వచ్చేరు.

రాత్రి వేట విషయాలు, పూర్వం పెదరాజుగారి అనుభవాలూ, అన్నీ కలగాపులగంగా సంభాషణలలో దొర్లిపోతున్నాయి.

పెదరాజుగారి పాలికాపు వెంకడు వచ్చేడు. వాడితో మరో ఇద్దరు నూతన వ్యక్తులుకూడా వున్నారు. అందులో ఒకడు పెదరాజుగారికి, నమస్కరించేడు. ఆయన ప్రతినమస్కారం చేస్తూ.

"ఎవరు వెంకా వాళ్లు"? అని ప్రశ్నించేరు.

"కొండకాడ గొల్లపాలెం బావూ" వెంకడు చెప్పేడు.

"నాను బాబూ చంద్రాయిని. ఏలినవోరు మరిసిపోనారుగానె, నాను తవరేటకొచ్చినప్పుడు తాటికాయా, మట్టాకొట్టి మకాంనొ కొట్టుకొచ్చేనోడ్ని" అన్నాడు.

"నువ్వు చెంద్రిగాడివటరా ! మీ బాబు అప్పిగాడు కులాసాగా వున్నాడా ?" అన్నారు రాజుగారు చంద్రాయిని పోల్చుకొని.

"నేడు బావూ, మూనేడు శనక్కాయల రోజుల్లో కాలం సేసీసినాడు" అన్నాడు విచారంగా.

అవునెప్పటివాడు నాకంటే పెద్దవాడు, నేనేదో ఇలా వున్నాను కాని కొంచం నడుస్తే, ఆయాసం అదీ వొస్తుంది" అన్నారు పెదరాజుగారు.

"ఏలినవోరు కరునించాలబావూ" అన్నాడు జంకుతూ ఏత చెంద్రాయి.

"ఏం! ఏం కావాలి!" అని చూసేరు రాజుగారు.

"పొరపాటు జరిగిపోనాది దివానం; రేతిరి సిన్రాజులంతా వొచ్చి నా కొంప దీసినారు" అన్నాడు చంద్రాయి.

"మే నిన్నేం చేశామురా?" ఆడిగేరు జగన్నాధంగారు.

"మా తమ్ముడు నరదా పడితేనే నిరుడీ రోజుల్లో పందలోల్లకాడ జిగిని పందికూన నుచ్చుకున్నాను. రేత్తిరి గూటికి రానేదు. ఏపయిందా అనె; ఆయాలదాకా గరువులన్నీ ఎతికినాం. అదే వొత్తది

కదా అనె కునుకొచ్చె తొంగుండిపోనాం దివానం. ఏలినవోరు సిన్రాజులంతా బేపిల్ని ఎంటేనుకొచ్చె గరువు కాడ సిక్కడ్డకూన్నె పొడునుకొచ్చినారంట మూనాల కిందట చాకలిల్లొచ్చె ఏభై రూపాయలి త్రావంటే యిచ్చేండుకాడు మావోడునాను ఇచ్చేయ్యే అంటే ఇన్నాకాదు. మావీ పొద్దు గరువులు మన తిరుగుతుంటేనె నతి వాడోల్లు సెప్పినారు. "దివానం రేతిరి బేపిల్ని ఏనుకొచ్చి తెల్లారిగట్ట వందింతెచ్చి మా కాళ్లంకాడ దించినారు. మాంనూసినాం 'ఏటి బావూ జగిని వంది నొట్టికెల్తన్నారంతే' రాజులకి కోపంవొచ్చి తంతారేవో అని వల్లకున్నాం. 'నీదయితే అప్పుడే అడుగుదు' అన్నారు. బావు. తెలసొచ్చినాను ఏలినవోరు కటాచ్చించాల" అన్నాడు గుడ్డలో నీరు నింపుకుని.

"మేము అడవివందిని పొడుచుకొస్తే మీ వంది అని వేషాలు వేనుకొస్తారా!" అని శంకరం లేచేడు.

"లేదు మారాజా బూదేవి సాచ్చిగా, నా తమ్ముడుమీన సెయ్యేసి సెవుతున్నాను. నతివాడోల్లు నూసినారు దివానం" అన్నాడు.

"అన్నీ దొంగవేషాలు తన్ను గాడిదని అన్నారు" జగన్నాధంగారు.

థాతమ్మ నాటకంలో యాక్టరులా లేచేడు, చంద్రాయి, దవడ టపాకాయలా పేలింది.

"బాబోయ్ రాజులు నంపేసినారు" అంటూ అక్కడే చతికిలబడ్డాడు చంద్రయి.

నీలాటి రేవుకి వచ్చేజనం నిలుచున్నారు. పశువులన్నీ దొడ్లకు తిరిగొస్తున్నాయి.

రాజుగారు మెల్లగా అరుగు దిగొచ్చేరు చంద్రాయిని చెయ్యవట్టుకు లేవనెత్తి లోవిట్లోకి తీసికెళ్లి ఏభై రూపాయలు చేతికిచ్చి పొమన్నారు. చంద్రాయితోనే మళ్లీ చావిట్లోకి తిరిగొచ్చేరు చినరాజులంతా కిక్కురుమనలేదు. బిక్కమొహాలు వేసి కూర్చున్నారు.

"నాకు అనుమానం వేసింది. ఊరవందేమో అని; లేకపోతే అడవి వంది సాపూదన్కం దీనికి లేకపోవడం ఏమిటా ? అంటే వూరుకున్నారా ? గిడనదేరిపోయింది, తొగలో ఉండిపోయింది, నొరిగ వంది, బరువుగా ఉంది, దిబ్బ, వొల్లకాడు అన్నారు. ఛీ! వెధవలు, వేటా లేదు పాటా లేదు రాచవుట్టక వుట్టి రతవందిని తిన్నారు పొండి వెధవ నాగమ్మలు" అనుకుంటూ రాజుగారు కోనేటివైపు వెళ్లిపోయారు.

"నాకూ అనుమానం వేసిందోయ్ చెప్పకేం గాని" అన్నారు జగనాధంగారు కాళ్లు చాపుకుని కూర్చుంటూను.

మరో వది నిమిషాల్లో చావిడంతా ఒకరితో ఒకరు చెప్పకుండా కాళీ చేసేరు.

ఎంకి బుంగనిండా గడ్డితవ్వుకుని నెత్తినుంచుకుని వొయ్యారంగా వస్తూంది. చిట్టీ, మంగీ, నరిసీ కడవలు వట్టుకుని నీలాటి రేవు కొస్తున్నారు.

"మంగత్తా మంగత్తా నూసినావె రేతిరి సిన్రాజులు ఏటకెళ్లి తెచ్చింది అడివివంది కాదటే, ఏత చెంద్రాయి మేపుకుంతన్న బిగిని వందట ! రాజుగోరి ఎంకడు నెప్పినాడు, గడ్డికెల్తొత్తుంటేనె" అంది, ఎంకి చిత్రంగా ముక్కులో నత్తు ఎగరవేనుకుంటూను.

"ఓలమ్మ ! ఓలమ్మ ! ఏం గాచారమే" అని మంగమ్మ ముక్కుమీద వేలు పెట్టుకుంది.

"సిన్రాజులసేరీ ఏట జగిని వందిని కాపోతే అడివివంది మీనటే" అంది నరిశి నవ్వుతూనూ, ఎంకికి అంతా అర్థమయినట్టు బుర్రతిప్పుకుంటూ గ్రామంలోకి వెళ్లిపోయింది.

## 17.3 పాఠ్యం సారాంశం

ఉదయంవేళ చినరాజులు వేటాడి తెచ్చిన వందిని చూసి ఊళ్లో అమ్మలక్కలు మాట్లాడుకుంటూ పాతరోజుల వేటలూ అప్పటి రాజుల గుణగణాలు వాళ్లు చేసిన వేట విందుల రుచులూ చెప్పుకుంటున్నారు.

ఆ వైభవమంతా పోయి దివాణం ఇంగువ కట్టిన గుడ్డలా ఉంది. మునలి రాజుగారు చినరాజులకు వేటాడేటందుకు ప్రోత్సాహమిస్తున్నారు.

పెదరాజుగారు విచ్చేసి వేటవివరాలు అడిగి తెలుసుకున్నారు. పెదరాజు కంటికి అది గొప్ప వేటలాగా కానీ, చచ్చిన పంది గొప్పపందిగా గాని కనిపించలేదు. అయినా చినరాజులు గొప్పలు చెప్పుకున్నారు.

వేటాడి తెచ్చిన పంది మాంసం తీసి వాటాలు వేసే ప్రయత్నాలు జరిగినాయి. రాజులంతా తృప్తిగా భోజనం చేసి సాయంత్రం సమావేశమైనారు.

కొండకాడ గొల్లె పాలెం నుంచి చంద్రాయిని వచ్చి పెదరాజుగారితో చినరాజులంతా వేటకు వచ్చి తన పందిని చంపి పోయినట్లు భయంభయంగా మనవి చేశాడు.

మేము అడవి పందిని పొడుచుకు వస్తే నీ పంది అని వేషాలేస్తావా? అంటూ రాజులు అతడిని కొట్టారు.

పెదరాజు చంద్రాయిని లోపలికి తీసుకెళ్ళి పరిహారంగా యాభైరూపాయలు ఇచ్చి పంపించేసి చిన్నరాజులను చివాట్లు పెట్టాడు.

ఊళ్లోవాళ్ల నవ్వులాట పాలైనారు చిన్నరాజులు.

## ఆకళింపు ప్రశ్నలు

**i) ఈ కథలో కన్పించే ముఖ్య ఘట్టాలను పేర్కొనండి.**

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

**ii) వేటకు వెళ్లి తిరిగి వచ్చాక చావిడి ఎట్లా ఉందో వర్ణించండి.**

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

iii) కథలో పెదరాజుగారి వర్ణనను వివరించండి.

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

iv) వేటలు పందిని కొట్టుక వచ్చాక ఆచారం ఏమిటో తెల్పండి.

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

v) రచయిత కథ ద్వారా పాఠకులకు ఏం చెప్పదలచుకున్నాడో 2 వాక్యాల్లో రాయండి.

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

................................................................................................................................

## 17.4 తెలుసుకోదగిన అంశాలు

17.1 లో చర్చించుకున్న కథానిక లక్షణాలను మనం పాఠ్యంలో చదువుకున్న కథానికకు అన్వయించుకోవాలి. ముందుగా ఈ కథకు కేంద్రమైన అంశం ఏమిటని ఆలోచిద్దాం. ఆ అంశాన్ని అర్థం చేసుకోవటానికి ఈ కింది కథలోని వాక్యాలు వీలుకలిగిస్తున్నాయి. గమనిద్దాం:

"అడవి వందిని పొడుచు కొచ్చేరు.....

... వాళ్ల ప్రతాపాలూ; కబుర్లూ, వీరోచిత గాథల్లో జయలక్ష్మిని చేపట్టిన సైనికుల సంభాషణల్ని స్ఫురింపచేస్తున్నాయి...

...పదేళ్ల కిందట ఊరు కాలి పోయినప్పుడు సకం స్లకం కాలి మొరడులా వున్నదాన్ని సింహ ద్వారమని, గోడలన్నీ జారి దిబ్బపడ్డ భాగాన్ని దివాన్ ఖానా అనీ, చావిడి ముందు భాగాన్ని బొంకులు దిబ్బ అనీ అనుకోవడం లాంఛనప్రాయంగా మిగిలేయిగాని, వాటి స్వరూపమే మారి పోయింది...

..."సిన్రాజుల 'సేరీ వట జిగిని వందిని కాపోతే అడివి వంది మీనటే" అంది సరిశి నవ్వుతూనూ..."

ఇవీ ఆ వాక్యాలు. కథమొదట, మధ్యన చివరన ఉన్నవి. చినరాజులు సాధించామనుకున్న మన విజయం చివరికి మహత్తు అంతా కోల్పోయి హాస్యాస్పదమయిన విషయం అయింది. అయినా ఆ మధ్యకాలంలో వీరుల్లా డాబుదర్పం చూపించారు. దానిని ఎగతాళి పట్టించటం ప్రధానంగా ఈ హాస్య కథ సాగింది.

దీనికి పుష్టిని ఇచ్చింది పూర్వకాలపు దర్పం అంటే బాగున్న రోజుల నాటి దివాణపు వైభవ వారసత్వపు వర్ణన.

లోపలి సరుకు గుల్లపారినా పైకి మటుకు గొప్పగా సాగుతున్న దివాణపు వాతావరణం బోలుతనం వాస్తవిక చిత్రీకరణను ఈ కథలో రచయిత చేశారు.

ఆ వాతావరణంలోని పాత్రలు అయిన బంగారి, మంగి, చిట్టి, సీతాలు, ఎంకి వాళ్లమాటలు కూడా కథకు శరీరాన్నీ పుష్టినీ ఇచ్చాయి.?

ఈ అవగాహనతో కథ మరోసారి చదివిచూడండి.

ఈ కథలోని వాతావరణం కళింగప్రాంతానికి సంబంధించింది. ఆ ప్రాంతపు మాండలిక పదాలూ మాండలికోచ్చారణ రీతులూ మనకు ఈ కథానికలో లభిస్తాయి. పాత్రలు విశ్వసనీయంగా, వాతావరణం వాస్తవంగా కన్పింపచేయటానికి రచయితలు పాత్రలకు అనుగుణమైన సంభాషణా శైలులు వాడతారు.

ఉదాహరణకు కథకుడు తన కథలో సరళమైన ఆధునిక ప్రామాణిక వచన శైలిని ఉపయోగించాడు. అడవి వందిన్ని పొడుచుకొచ్చేరు. యింకా సూర్యుడుదయించనేలేదు. ఐతే పొడుచుకొచ్చారు అని రాయకపోవటాన్ని గమనించండి.

బంగారి మాట తీరు చూడండి. బంగారి కథలో ఒకపాత్ర. చదువుకున్నది కాదు. అందువల్ల అక్కడి యాస ఆమె మాట తీరులో కన్పిస్తుంది:

"ఓలమ్మా ! ఎంత బలిసిందే ! దాని జిమ్మడా, గరువు మీద ఏరుచనగ చేసంతా దాని యెదాన్నె ట్టుకుంది"

రాజులకు చెందిన వ్యక్తి సుదర్శనం మాటతీరు చూడండి" ఒంటి పంది క్షణంలో తప్పుకుంది. లేకపోతే యీపాటికి తమరు బండి తోలించుకు అడవికి రావలసిందే."

ప్రాంతీయ పదాలూ, పలుకుబళ్లూ కొన్నిటిని ఉదాహరణ ప్రాయంగా గుర్తిద్దాం.

ప్రాంతీయ మాండలిక పదాలు: కాగు చెట్టు, రాట్ల, ఏటపోతు, కోక గాలికూన, తొగ, గెడ్డ, వరిగ, తాటికమ్ములు

వర్గమాండలిక పదాలు: ఓలమ్మా వరుచనగ, రాజుగోరి, మాంసం, నోగిలీ, తొంగున్న

కథానికల్లో వాతావరణ చిత్రణ, పాత్ర చిత్రణలో భాగంగా వర్ణనలు చేయటం కథకుల రివాజు. వర్ణనలలోని శైలి సాధారణంగా ఒక మనస్థితిని తీసుకుని వస్తుంది. ఉదాహరణకు కథ ప్రారంభంలోని వర్ణనను విశ్లేషిద్దాం. "ఎదురుగా ఉన్న కాగుచెట్టు వచ్చగా ఆకుతొడిగి ముచ్చటగా ఉంది. పక్కనే చెట్టునానుకొని వున్న కోనేటిలో తామరపువ్వులూ, ఆకులూ సూర్యునికోసం విప్పుకుంటూ ఉన్నాయి." రెండో వాక్యంలో కవిత్వశైలి చోటు చేసుకొంది. మొదటి వాక్యం మాత్రం సాదా వచనమే.

## అభ్యాసాలు చేయండి

i) దివాణం సేరీవేటలోని మాండలిక పదాలను పదింటిని రాయండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

ii) కథానికల్లో భిన్న శైలులు ఎందుకుంటాయో 50 పదాల్లో రాయండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

iii) కథలోని ఈ మాండలిక పదాలను ఆధునిక ప్రామాణిక భాషలో ఎట్లా రాస్తారో తెల్పండి.

| మాండలిక పదరూపం | ఆధునిక ప్రామాణిక రూపం |
|---|---|
| మాంసం | |
| నోగిల్లో | |
| పెదరాజుగోరు | |
| నూడ్చేదు | |
| బయ్యాం | |
| సాచ్చి | |
| నాను | |
| జనమ | |
| కురన | |
| ఏరుచనగ | |

........................................................................................................

........................................................................................................

........................................................................................................

iv) కథానికలోని జాతీయాలను గుర్తించి రాయండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 17.5 ముఖ్యవిషయాలను గుర్తుంచుకుందాం

- దివాణం సేరీవేట కథానిక అనే సాహిత్య రూపానికి చెందింది. ఈ కథానికలో మనం ముఖ్యంగా గమనించిన అంశాలు రెండు
  i) రచయిత తానుగాధ కథచెప్పే సందర్భంలో ఆధునిక ప్రామాణిక వచనశైలిని వాడారు.
  ii) పాత్రల ప్రాంతాన్నీ వర్గాలనూ, స్వభావాలను దృష్టిలో ఉంచుకొని వాటివాటి శైలులను వేరు వేరుగా చిత్రించారు.
- ఈ కథ కళింగాంధ్ర వాతావరణాన్ని చిత్రించిన కథ. అందువల్ల కథలో ఆ ప్రాంతపు మాండలిక పదాలు, యాసా కన్పిస్తాయి.

### అభ్యాసాలకు మాదిరి జవాబులు

i) సేరీ, గడ్డి బుంగ, దూపుడు, బలును దుబ్బు, దుక్క, బేపి, జగిన పంది, కొంజా, కాసా, దూపుడు

ii) కథానికలో ఒక ఇతివృత్తం ఉంటుంది. ఇతివృత్తంలో కొన్ని పాత్రలుంటాయి. పాత్రలు ఒక ప్రాంతానికో, వర్గానికో సంబంధించి ఉంటాయి. వాటిమధ్య మానవ సంబంధాలుంటాయి. పైగా కథచెప్పే రచయిత ఒకడుంటాడు. కథ చెప్పే రచయిత తన భాషలో అంటే సమాజంలో నలువురికీ సమ్మతమైన శైలిలో కథనం కొనసాగిస్తాడు. మిగతా పాత్రలు ప్రాంతీయమైన శైలులనో, వర్గశైలులను ఉపయోగిస్తున్నట్లుగా రచయితలు రాస్తారు. వాస్తవికంగా విశ్వసనీయంగా కథ ఉండేందుకు కథానిక రచయితలు ఈవిధంగా భిన్న శైలులను ప్రదర్శిస్తారు.

iii) మాంసం, లోగిట్లో, పెదరాజుగారు, చూడలేదు, భయం, సాక్షి, నేను, జన్మ, కురుచ, వేరుసెనగ

iv) లోకాభిరామాయణం, ఎదానెట్టుకొను, కన్ను విప్పు, ఈటెచేయు, కాలంచేయు, కొంపదీయు, వేషాలు వేయు, మీద చెయ్యేసి చెప్పు